




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 21-08-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 287 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం

**నూతన కోర్టుల భవన సముదాయాన్ని ప్రారంభించిన**
**సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ**

**ఇదే వర్సిటీలో నేనూ చదివా.. ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి**
**సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ**





విజయవాడ, (విజయభాను న్యూస్) : పదేళ్ల క్రితం నూతన కోర్టు భవనాలకు తానే శంకుస్థాపన చేశానని.. ఇప్పుడు వాటిని తానే ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ అన్నారు. విజయవాడ న్యాయస్థానాల ప్రాంగణంలో నిర్మించిన జీ7 నూతన భవనాలను ఈ ఉదయం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు. 'వక్తలంతా ఆంగ్లంలో అనర్గళంగా ప్రసంగించారు. సీఎం తెలుగులో మాట్లాడాక.. నేను మాట్లాడకపోతే బాగుండదు. నేను, సీఎం జగన్ తెలుగులో ప్రసంగించడం సంతోషకర విషయం. కోర్టు భవన నిర్మాణాలు పూర్తికావడం చాలా సంతోషించదగ్గ విషయం. రాష్ట్ర విభజన, ఆర్థిక సమస్యలు, నిధుల జాప్యంతో ఈ భవనాల నిర్మాణం ఆలస్యమైంది. జాప్యం వల్ల లాయర్లు, జడ్జీలు, బార్ అసోసియేషన్ సభ్యులు ఇబ్బందిపడ్డారు. ఇప్పటికీ ఈ కాంప్లెక్స్ పూర్తికావడం సంతోషదాయకం. పూర్తయిన భవనాలను సక్రమంగా వినియోగించుకోవాలి'

'ప్రజలందరికీ సత్వర న్యాయం చేకూర్చే బాధ్యత న్యాయవాదులపై ఉంది. న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేసుకుంటూ వచ్చాం. భవనాల నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు రావాలని కోరాను. కొన్ని రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భవనాల నిర్మాణాలకు కేంద్రం నిధులు ఇస్తే సహకరించినట్లవుతుంది. ఇక న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం. న్యాయవ్యవస్థను పటిష్ఠ పరిచే కార్యక్రమాల్లో భాగస్వామ్యం తప్పనిసరి. సమాజంలో మార్పు కోసం న్యాయవాదులు కృషి చేయాలి. సీనియర్ న్యాయవాదులు జూనియర్లకు ప్రోత్సాహమిస్తే బాగుంటుంది.

చాలా మంది గొప్ప మనసుతో నన్ను ఆదరించి పైకి తీసుకువచ్చారు. ఈ నెల 27న పదవీ విరమణ చేయబోతున్నా. నా ఉన్నతికి, విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు.

**సీఎం సహకరించారు..**

'రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సహకరిస్తానని సీఎం జగన్ అన్నారు. నిర్మాణాల పూర్తికి సీఎం సహకరించారు. విశాఖలో కూడా కొన్ని భవనాల నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉంది. విశాఖలో భవన నిర్మాణాల పూర్తికి సీఎం సహకరిస్తారని ఆశిస్తున్నా' అని జస్టిస్ ఎన్.వి. రమణ పేర్కొన్నారు.

**ఇది గుర్తుండిపోయే ఘట్టం.. : జగన్**

'విజయవాడలో నూతన జిల్లా కోర్టు భవనాలు ప్రారంభమయ్యాయి. ఇవాళ సీజేఐ చేతుల మీదుగా ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. 2013లో జస్టిస్ ఎన్.వి. రమణ చేతులమీదుగా భూమిపూజ జరిగింది. నిర్మాణాల ప్రారంభోత్సం కూడా ఆయన చేతులమీదుగానే జరిగింది. ఇది గుర్తుండిపోయే ఘట్టం. న్యాయవ్యవస్థకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. న్యాయవ్యవస్థకు చెందిన ప్రతి విషయంలో సహకారానికి సిద్ధం' అని సీఎం జగన్ ప్రకటించారు.

**ఇదే వర్సిటీలో నేను చదివా.. ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి:**
**సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణకు

తరువాయి 2లో..

## పద్యం పుట్టిన నేలలో మద్యం ప్రవహిస్తోంది

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



సిద్దవటం (విజయభాను న్యూస్) : కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటించారు. బాధిత కౌలు రైతు కుటుంబాలను పరామర్శించిన పవన్.. ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున 173 మందికి రూ.1.73 కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్దవటంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. కౌలు రైతులకు కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం లేదన్నారు. ''రాయలసీమ చదువుల నేల.. పద్యం పుట్టిన నేల. పద్యం పుట్టిన నేలలో నేడు మద్యం ప్రవహిస్తోంది. ఇంటింటికీ చీప్‌లిక్కర్ వచ్చిందని యువత చెబుతున్నారు. ఉపాధి లేకుంటే యువత ఏం చేయాలి. ఎవరి కాళ్లపై వారు నిలబడేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయకుండా ఉండి ఉంటే ఈరోజు ఏపీకి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. ప్రస్తుతం వైకాపాలో మంత్రులుగా ఉన్నవారు, మంత్రులుగా పనిచేసిన వారు దగ్గరుండి విలీనం చేయించారు. అయినా, ఏనాడూ పట్టించు కోలేదు. 9 నెలల్లో అధికారంలోకి వస్తానని పార్టీ పెట్టలేదు. రాజకీయాల వెనుక ఉన్న కష్టనష్టాలు నాకు తెలుసు. అందుకే పాతికేళ్ల ప్రస్థానం అని చెప్పా. నేను ఎప్పుడూ కులమతాల గురించి ఆలోచించను. మనదేశ .

తరువాయి 2లో..

## స్కూళ్లలో బాలలపై లైంగిక వేధింపులకు చెక్



**అమరావతి, (విజయభాను న్యూస్) :** సుప్రీంకోర్టు, హైకోర్టు జువెనైల్ జస్టిస్ కమిటీ ఆదేశాల మేరకు స్కూళ్లలో పిల్లలపై లైంగిక వేధింపుల నివారణకు పాఠశాల విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది. లైంగిక వేధింపులు, పోక్సో చట్టం గురించి పిల్లల్లో అవగాహన కల్పించాలని ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా విద్యా శాఖాధికారులను ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని అన్ని పాఠశాలల్లో పోస్టర్లు, ఫిర్యాదు పెట్టెలు ఉంచాలని తెలిపింది. విద్యార్థులందరికీ కనిపించేలా పోస్టర్లు ఉంచాలని, తగిన పరిమాణంలో తగిన మెటీరియల్‌తో కూడిన ఫిర్యాదు పెట్టె హెడ్‌మాస్టర్ గది వెలుపల ఉంచాలని సూచించింది. ఫిర్యాదులను ఈ పెట్టెలో వేయవచ్చు.

ఇతర ప్రధాన సూచనలు

పోస్టర్లలో ఏకరూపత ఉండాలి. పోస్టర్ల

తరువాయి 4లో..

## బీసీ-డీగా మున్నూరు కాపులు.. ఏపీ సర్కార్ కీలక ఉత్తర్వులు

అమరావతి: మున్నూరు కాపు కులస్తులకు బీసీ-డీ కింద ఏపీ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. ఈ మేరకు బీసీ-డీ కింద కుల ధ్రువీకరణ పత్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు హర్షం వ్యక్తం చేశారు.

కాగా, ఇటీవల గోదావరి జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మున్నూరు కాపులు వినతి పత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన సీఎం జగన్.. బీసీ-డీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీకి ఆదేశాలు ఇచ్చారు.






## వీఎంఆర్డీఏ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం మెట్రో పొలిటన్ రీజియన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున పరిశీలించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీఎంఆర్డీఏ అధికారులతో కలిసి సిరిపురం జంక్షన్ లో వి.యం.ఆర్.డి.ఏ కార్యాలయం ఎదురుగా వున్న సుమారు 1.72 ఎకరాల విస్తీర్ణంలో రూ.80 కోట్ల నిధులతో 11 అంతస్తుల సముదాయములో ఐదు (5) అంతస్థుల పార్కింగ్, ఆరు (6) అంతస్థుల వాణిజ్య మరియు కార్యాలయ సముదాయాల కొరకు నిర్మాణం అవుతున్న 'మల్టీ లెవల్ కార్ పార్కింగ్ మరియు వాణిజ్య సముదాయాలు' ప్రాజెక్ట్ పనులను మరియు సీ-హారియర్ మ్యూజియం నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ మరియు వాణిజ్య సముదాయాల పనులను ప్రతీ నెల పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఎటువంటి ఆలస్యం లేకుండా మే 2023 నాటికి పూర్తి చేయాలని, దానికొరకు అవసరమైన మేరకు క్యాంపు కార్మికులను పెంచుకుంటూ నిర్నీత సమయానికి పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. పూర్తి చేసిన పనులు నాణ్యత పరంగా ఉండాలని వీఎంఆర్డీఏ ఇంజినీర్లను మరియు విజయ్ నిర్మాణ్ కంపెనీ గుత్తేదారులకు

తరువాయి 2లో..

# నందోత్సవం మరియు వ్యాసపూజ ఆహ్వానం

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :



హరే కృష్ణ మూవ్మెంట్ వారి ఆధ్వర్యములో 18,19 ఆగష్టు 2022 శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు గాదిరాజు పాలస్ లో నిర్వహించడం జరిగింది . శ్రీ శ్రీ శ్రీ నితాయి గౌరంగ మందిర్ , ఎండాడ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి లో చివరి రోజు వ్యాసపూజ (గురు పూజ ) మరియు నందోత్సవం ,ఈ రోజు శ్రీ కృష్ణ జన్మాష్టమి మరుసతి రోజు నందోత్సవం ( నందమహరాజు కు పుత్రుడు జన్మించాడని బృందావన వాసులు నిర్వహించబడిన పండుగ ) మరియు వ్యాస పూజ ( గురు పూజ ) హరే కృష్ణ మూవ్మెంట్ వ్యస్థాపక గురువు శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభు పదుల పుట్టిన రోజు . శ్రీ కృష్ణ జన్మాష్టమి పక్క రోజు శ్రీ నంద మహా రాజు తనకు కుమారుడు జన్మించారు అని ప్రజలందరితో కలసి ఉత్సవమును నిర్వహించడం . దీనిని నందోత్సవం గా శ్రీ కృష్ణ జన్మాష్టమి మరుసతి రోజు హరే కృష్ణ మూవ్మెంట్ వారు ఈ రోజు జరుపబడినది. హరే కృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాపక గురువు గారు శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద గారి 126 వ ఆవిర్భావ దినోత్సవం (పుట్టిన రోజును) పురస్కారించుకొని ఈ రోజు వారి విగ్రహానికి అభిషేకము నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద గారి జీవిత విశేషాలను డాక్టర్ నిష్కించిన భక్త దాస గారు భక్తులకు వివరించారు. కృష్ణ చైతన్యాన్ని వ్యాప్తి చేస్తున్న హరే కృష్ణ ఉద్యమము హరే కృష్ణ మూవ్మెంట్ . భగవద్గీతలో శ్రీ కృష్ణ భగవానుడు అందించిన అమృత సందేశాన్ని విశ్వవ్యాప్తి చేయుట మరియు పూజ్యనీయులైన ఏ .భక్తి వేదాంత శ్రీల ప్రభుపాదులు స్థాపించిన కృష్ణ చైతన్య ఉద్యమ లక్ష్యాలను సఫలీకృతం చేయటము దీని లక్ష్యం . ఆధునిక సంక్షుభిత పరిస్థితులలో ఈ సందేశాలు మానవాళికి చలివేంద్రంలాంటివి. ఈ బోధనల ఆధారంగా హరేకృష్ణ ఉద్యమ భక్తులు స్థానికంగా అనేక కార్యక్రమములు నిర్వహిస్తున్నారు, జనులు ఆధ్యాత్మిక ప్రయోజనం పొందుతున్నారు.

ప్రస్తుత సమాజంలో కుల, మత, జాతి, ప్రాంత, లింగ బేదాలతో కలియుగంలో గొడవలు పెట్టుకుంటు ప్రశాంతత లేకుండ వుంటున్నారు. ఈ



తరుణంలో శ్రీ ఏ సి భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారు 1960 లో ఈ సంకీర్తనాన్ని విశ్వవ్యాప్తి చేసారు. వీరు చెప్పిన ఒకే మంత్రముతో ప్రపంచములోని అన్ని దేశాలవారు తమతమ ప్రాంత, కుల, లింగ బేదాలను మరచి హరే కృష్ణ జప యజ్ఞం తో సంకీర్తన నిర్వహించి ప్రశాంతత పొందుతున్నారు.

అద్యాత్మిక అవగాహన లేకపోవడం కారణంగా ప్రపంచ ప్రజలలో ప్రశాంతత లేకుండా తెలియని మానసిక వొత్తిల్లకు లోను అవుతున్నారు. ఈ సంకీర్తన యజ్ఞల కారణంగా ప్రజలలో బేదాలు మరచి మనుషుల మద్య ఐక్యమత్యం వచ్చి ప్రశాంతత పొందకలుగుతారు. హరేకృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాపక ఆచార్యులు "శ్రీ ఏ.సి.భక్తి వేదాంత శ్రీల ప్రభు పాదులు" వారి 126వ జన్మదినోత్సవాన్ని పురస్కహరించుకొని ఈ రోజు అనగా 20-08-2022

సాయంత్రం 5 గంటలకు శ్రీ శ్రీ నితాయి గౌరంగ మందిరము ఎండాడ లో, "వ్యాసపూజ" మహోత్సవ" ( హరేకృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాపక ఆచార్యులు "శ్రీ ఏ.సి.భక్తి వేదాంత శ్రీల ప్రభు పాదులు" వారి 126 వ జన్మదినోత్సవం) సందర్భముగా జరిగింది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నిష్కించన భక్తదాస గారు, అధ్యక్షులు "హరేకృష్ణ మూవ్మెంట్" వారు భక్తులకు హరేకృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాపక ఆచార్యులు "శ్రీ ఏ.సి.భక్తి వేదాంత శ్రీల ప్రభు పాదులు" వారి జీవిత విశేషాలను తెలియచేసారు.

# శభాష్ పైడి

## - దొరికిన బంగారం అందజేత



శ్రీకాకుళం (విజయభాను న్యూస్): నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ అంబెడ్కర్ కూడలి వద్ద రెండు తులాల చేతి గొలుసు(బ్రాస్లెట్)ని కోటబొమ్మాలి నివాసులు తంగుడు ప్రదీప్ కుమార్(30) S/o కృష్ణారావు శనివారం ఉదయం పోగొట్టుకున్నాడు.అంబెడ్కర్ కూడలి వద్ద ఉన్న పోలీస్ కాంప్లెక్స్ లో డైమండ్ షూ మార్ట్ నిర్వాహకులు పైడి సాయికుమార్,పైడి వెంకటరమణ లకి చేతి గొలుసు దొరికింది.సాయికుమార్ వెంటనే పోలీసులు కి సమాచారం అందించారు.ఈలోగా అటువైపుగా చేతిగోలుసు పోగొట్టుకున్న వ్యక్తి వెతకడం చూసి విషయాన్ని వారితో సాయికుమార్ చెప్పాడు.ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకుని ఆధారాలు చూసి ఇవ్వాలని పోలీసులు చెప్పడంతో చేతిగోలుసు అందజేశారు. పోగొట్టుకున్న చేతిగోలుసు మళ్ళీ దొరకడంతో తంగుడు ప్రదీప్ కుమార్ ,అతని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.డైమండ్ షూ నిర్వాహకులు పైడి సాయికుమార్ ,పైడి వెంకట రమణ లకు ధన్యవాదాలు తెలిపారు.వారు నిజాయితీగా అప్పజెప్పడంతో స్థానికులు, పోలీసులు అభినందించారు.

# పద్యం పుట్టిన నేలలో మద్యం ప్రవహిస్తోంది

సామాజిక మూల లక్షణం కులం. కులమతాలపై రాజకీయాలు చేస్తే దేశం విచ్ఛిన్నం అవుతుంది. నేనెప్పుడూ వ్యక్తులపై పోరాటం చేయను.. భావాలపైనే పోరాటం. 2014లో మార్పు కోసం బయటకు వచ్చాను. వారసత్వ రాజకీయాలకు కొంతైనా అడ్డుకట్ట వేయాలి. అన్న పట్టించుకోలేదని చెల్లెలు మరో పార్టీ పెట్టారు. రాయలసీమలో 11 శాతం ఉన్న మాదిగలు, 8శాతం ఉన్న మాలల గురించి పట్టించుకున్నారా? కులం, మతం, ప్రాంతం దాటి వచ్చిన మనిషిని నేను. సొంత బాబాయ్‌ని చంపిన వారిని ఇప్పటివరకు ఎందుకు పట్టుకోలేదు? కోడి కత్తితో జగన్‌పై దాడి చేస్తే ఏపీ పోలీసులపై నమ్మకం లేదన్నారు. ఇప్పుడు సీఎం మీరే కదా.. ఇప్పుడెందుకు నమ్మకం లేదు? ఎంతకాలం దోపిడీ, దౌర్జన్యాలు చేస్తారు. మేం అధికారంలోకి వస్తే వ్యవస్థలను బలోపేతంచేస్తాం. రాయలసీమలో వెనుకబడిన వారంతా తలెత్తుకునేలా చేస్తాం. మార్పు కోసమే జనసేన మీ ముందుకు వచ్చింది. ఒక్కసారి జనసేనను నమ్మి ఆదరించండి" అని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు

# బీచ్ పరిశుభ్రత లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకై శిక్షణా కార్యక్రమం



విశాఖపట్నం,(విజయభాను న్యూస్): మహా విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిర్మూలనకై, రాష్ట్ర ప్రభుత్వం మరియు న్యూయార్క్ చెందిన "పార్లే ఫర్ ది ఓషన్" ఎన్జీవో సంస్థ సంయుక్తంగా ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న బీచ్ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా, వార్డు సెక్రటరీలకు, వాలంటీర్లకు, పారిశుద్ధ కార్మికులలకు, ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేతకు సంబంధించి రెండవ విడత శిక్షణ కార్యక్రమం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆదేశాల మేరకు శనివారం నిర్వహించడమైనదని జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ మాట్లాడుతూ, విశాఖ నగర సముద్ర తీర ప్రాంతంలో ఆగస్టు 26వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం, "పార్లే ఫర్ ది ఓషన్" సంస్థ సంయుక్తంగా నిర్వహించనున్న బీచ్ పరిశుభ్రత కార్యక్రమంలో, ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేతకు సంబంధించి వార్డు సెక్రటరీలు, వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులను 40 బృందాలుగా ఏర్పరిచి రెండో విడతగా ఈ రోజు శిక్షణను వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఒక బృందంలో ఇద్దరు వార్డు కార్యదర్శులకు, 10 మంది వాలంటీర్లు మరియు 10 మంది

పారిశుధ్య కార్మికులకు శిక్షణలో విధులను కేటాయించడమైనది అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా బీచ్ తీర ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం ద్వారా పరిశుభ్రంగా బీచ్ తీర ప్రాంతాన్ని మనం కాపాడుకోగలమని అదనపు కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనర్ కమిషనర్లు వెంకటరమణ, రాము, శివ ప్రసాద్, చక్రవర్తి, సహాయ వైద్యాధికారులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ కిషోర్ కుమార్, ఎస్ ఎస్ వెంకటరమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, "పార్లే ఫర్ ది ఓషన్" ఎన్జీవో సంస్థ నుండి జోనాస్ జెర్, అల్వేనియ లావెన్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం



ఆచార్య నాగార్జున యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. వర్సిటీలో జరిగిన 37, 38వ స్నాతకోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ ఎన్.వి. రమణను గౌరవ డాక్టరేట్‌తో యూనివర్శిటీ సత్కరించింది. అనంతరం సీజేఐ విద్యార్థులకు పట్టాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.

'ఆచార్య నాగార్జున వర్సిటీకి గొప్ప చరిత్ర ఉంది. డాక్టరేట్ ఇచ్చి గౌరవించిన వర్సిటీకి ధన్యవాదాలు. ప్రస్తుత సమాజంలో విద్యకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఈ వర్సిటీ నుంచి వెళ్లిన చాలా మంది వివిధ హోదాల్లో ఉన్నారు. వృత్తి విద్యా కోర్సులు అభ్యసించిన వారికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఇదే వర్సిటీలో నేను కూడా చదివా. యూనివర్సిటీతో నాకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. మేం చదివేటప్పుడు వర్సిటీలో ఇన్ని గదులు లేవు. సమాజంలోని అనేక విషయాలపై చర్చ జరిపేవాళ్లం. ఇప్పుడలాంటి చర్చలు విద్యార్థులు జరుపుతున్నట్లు కనిపించడం లేదు. ప్రజాసమస్యలపై అవగాహన కలిగి.. వాటికి పరిష్కారం చూపగలగాలి' అని సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ అన్నారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, మంత్రి బొత్స సత్యనారాయణ, వీసీ రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు.

**నూతన కోర్టుల భవన సముదాయాన్ని ప్రారంభించిన సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ**

విజయవాడ న్యాయస్థానాల ప్రాంగణంలో నిర్మించిన జీ+7 నూతన భవనాలను ఈ ఉదయం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, సీఎం జగన్‌తో కలిసి ఆయన న్యాయస్థానాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం హైకోర్టు సీజే, సీఎం జగన్‌తో కలిసి నూతన భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. 29 విశాలమైన ఏసీ కోర్టుల హాళ్లు, ఏడు లిఫ్టులు, న్యాయవాదులకు, కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు, క్యాంటీన్ సహా అన్ని సదుపాయాలతో నూతన కోర్టు భవనాలు అందుబాటులోకి వచ్చాయి.






# వీఎంఆర్డీఏ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున



ఆదేశించారు. అదేవిదముగా అర్ కే బీచ్ సమీపంలో ఏ.యు కన్వెన్షన్ సెంటర్ దగ్గర నిర్మాణంలో యున్న సీ-హారియర్ మ్యూజియం నిర్మాణ పనులకు సంబంధించి A/C పనులను, ట్రాన్స్ఫర్మర్ ఇన్సులేషన్ , మ్యూజియం ప్రదర్శనకు సంబంధించిన ఆర్ట్ క్రాఫ్ట్ , డిస్ప్లే బోర్డ్స్ వంటి నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేసి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ద్వారా ప్రారంభోత్సవం చేయుటకు సిద్ధం చెయ్యాలని అధికారులకు మరియు గుత్తేదారులకు ఆదేశించారు. అనంతరం ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణంలో నిర్మించబోయే క్లబ్ బిల్డింగ్ స్థలం పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో వీఎంఆర్డీఏ యస్.ఈ భవానీ శంకర్,ఈ.ఈ బలరాం ,మల్టీ లెవల్ కార్ పార్కింగ్ మరియు సీ-హరియర్ మ్యూజియం గుత్తేదారులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**ఆనందపురం, వాయిస్ న్యూస్ :** మండలంలోని గొట్టిపల్లి పంచాయతీ చీమలమెట్టపాలెం గ్రామంలో బంగారమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి భీమిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ కోరాడ నాగభూషణరావు విరాళం అందించారు. గుడి నిర్మాణానికి తమ వంతు చేయూతనిస్థామని తన కుమారుడు వేముల వలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఇచ్చిన హామీ మేరకు గ్రామస్తులకు 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా నాగభూషణరావు మాట్లాడుతూ అందరూ ఆధ్యాత్మిక చింతన అలవరచుకోవాలి అన్నారు. ఆధ్యాత్మికత ద్వారా మనసు ప్రశాంతంగా ఉండటమే కాకుండా తలపెట్టిన పనులు నిర్విఘ్నంగా విజయవంతం అవుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాలిన వెంకన్న, ఎర్ర బంగారు నాయుడు(బన్నీ), ఎర్ర అప్పలనాయుడు, పాలిన అప్పలరాజు, ఎర్ర రాజు, కేశా నాగేశ్వరరావు, పాలిన రమణ తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ భీమిలీ డివిజన్ ఒకటవ డివిజన్ చిట్టివలస లో సరగడ నర్సింగరావు కుమార్తె వివాహ మహోత్సవానికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించిన గీతం అధినేత మతకుమిల్లి శ్రీ భరత్, భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ కోరాడ రాజబాబు తోపాటు భీమిలి రూరల్ మండలం అధ్యక్షులు డిఏఎన్ రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పద్మశాలి కమిటీ సభ్యులు వానపల్లి సత్య నియోజకవర్గ వాణిజీవిభాగ ఉపాధ్యక్షులు యరబాల అనిల్ ప్రసాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిట్ట సురేష్ సీనియర్ నాయకులు మద్దెల గురుమూర్తి చిలక నర్సింగరావు నరవ రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో
## పారిశ్రామిక కంపెనీలపై విద్యార్థులకు అవగాహన




మాకవరపాలెం(విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం మాకవరపాలెం అవంతి కళాశాలలో శనివారం పలు పారిశ్రామిక కంపెనీల పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు మాట్లాడుతూ పారిశ్రామిక కంపెనీల్లో ఉద్యోగాలు పొందాలంటే విద్యార్థులు తనదైన శైలిలో చదవాల్సి ఉంటుందన్నారు. అనంతరం పలు కంపెనీలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక బ్యాంక్ కాలని సన్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులు కృష్ణ, యశోద, రాధ మరియు గోపిక వేషా లతో ఆహూతులను అలరించారు.చక్కని పాటలు, అందమైన నృత్యాలు పాఠశాల ప్రాంగణమంతా కళ కళలాడింది. ఈ సందర్భంగా సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చిన వారందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థు లందరికీ విద్యతో పాటు మన సంస్కృతీ సంప్రదాయాలను తెలియ జేయాల్సిన బాధ్యత గురువులతో పాటు తల్లిదండ్రులపై కూడా వుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సన్ స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## - గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం



గాజువాక (విజయభాను న్యూస్): జీవీ ఎంసీ 87వ వార్డు పరిధిలో గల లక్ష్మీపురం నిర్వాసిత కాలనీలో డ్రై డే కార్యక్రమాన్ని జిఎంసి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే జీవీఎంసీ సిబ్బంది సూచనలను పాటించాలని అన్నారు. ఇంటి లోపల ఇంటి వెలుపుల చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, తద్వారా ఏ రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటామని ఆయన చెప్పారు. నీటి నిల్వలను లేకుండా చూసుకోవాలని లేదంటే డెంగు మలేరియా తదిర ప్రాణాంతక వ్యాధులకు గురుగాక తప్పదని ప్రజలను హెచ్చరించారు. తడి పొడి చెత్తను వేరుచేసి సిబ్బందికి అందజేయాలని పేర్కొన్నారు. అనంతరం వీధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైఎస్ఆర్సీపీ నాయకులు బొడ్డ గోవిందా, దుగ్గపు దానప్పలు, బోండా గోవింద రాజులు, ముద్దపు కిరణం, సానిటరీ సూపర్వైజర్ బీవీ రామారావు, మలేరియా సూపర్వై జర్ మల్లేశ్వర రావు, వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, వార్డ్ శానిటరీ కార్యదర్శిలు జీవీఎంసీ వైద్య సిబ్బంది వాలంటీర్లు వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైలా ప్రసాదరావుకు ఘన సన్మానం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని ములకలాపల్లి గ్రామంలో ఘనంగా జరిగిన శ్రీ గౌరి పరమేశ్వర దేవాలయం ప్రారంభ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ ఆలయ నిర్మాణం కొరకు గతంలో పైలా రూ.30 వేలు, పైలా యువసేన ప్రతినిధులు రూ.10 వేలు మొత్తం రూ.40వేలు విరాళంగా అందించారు. ఈ సహకారం అందించిన పైలాను గ్రామ పెద్దలు శనివారం ఘనంగా సన్మానించారు.

## గంథాలయానికి
## మైక్ సెట్ విరాళం



మాకవరపాలెం(విజయభాను న్యూస్) : మాకవరపాలెం గ్రామానికి చెందిన రిటైర్ ఉపాధ్యాయుడు ముత్యాల వెంకటరాజు, కోసూరు రామారావు ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయానికి శనివారం గ్రంథాలయ అధికారి చంద్రకళకు మైక్ సెట్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగరాజు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణరెడ్డిని కలిసిన సిఇసి సభ్యులు పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పెంటకోట కన్వెన్షన్ లో జరుగుచున్న ఒక వివాహ వేడుక కు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి ని వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి చుక్క రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు రావు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా మాధ్యమాలు
# ప్రతిష్టాత్మకమైన వేదికలు కావాలి

## - ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రభుత్వ సంక్షేమ విధి విధానాలు ప్రజలకు తెలపడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో మీడియా మాధ్యమాలు ప్రతిస్టాత్మకమైన వేదికలు కావాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని తారువ గ్రామం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు చేతులమీదుగా కేర్, సేవ్ యూట్యూబ్ ఛానల్ ను ప్రారంబించారు. కేర్, సేవ్ ఒక హెల్త్ కేర్ సెంటర్ గా గత 10 సంవత్సరాలుగా ప్రజలకు ఎంతో సేవనందిస్తుందన్నారు. అదే స్ఫూర్తి తో ఈరోజు ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు వినోదం, విజ్ఞానం ,ఆధ్యాత్మిక విషయాలతో పాటు ప్రభుత్వ పాలన పై ప్రజల స్పందనను తెలియ జేయడంలో ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధి ల ఉండాలనే ప్రయత్నంతో, ఆలోచనతో ఈ ఛానల్ ను ప్రారంభిస్తున్నామని ఛానల్ సి.ఈ.ఓ నాగేంద్ర ప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ సమన్వకర్త ఈర్లే అనురాధ, ఛానల్ క్రియేటివ్ డైరెక్టర్, ఏపీ.ఫిలిం ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.స్. బాషా , చీఫ్ కెమెరామెన్ డేగల శ్రీహరి ,ఎడిటర్ భాస్కర్ లచ్చిరెడ్డి, ఛానల్ యాంకర్ చైత్యన స్రవంతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలోని మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అనకాపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గండి సన్నిబాబు (జూనియర్ రాజీవ్ గాంధీ )రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో పలు సంస్కరణలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ చట్టాన్ని అమలు చేసి దళితుల హృదయాల్లో చెరగని ముద్రవేశారన్నారు. యువతి, యువకులకు 18ఏళ్లకే ఓటు హక్కును కల్పించారన్నారు. కంప్యూటర్ రంగాన్ని భారత దేశంలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.



**కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ కి.శే ధూళిపూడి సత్య విజయ కుమార్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో నిరుపేదలకు లయన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఫీడ్ ది హంగర్' కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో ధూళిపూడి సత్యనారాయణ, ధూళిపూడి సుబ్బారావు, లయన్స్ సభ్యులు బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, పేరయ్య రాజు , ధూళిపూడి బాబి, ధూళిపూడి చంద్రశేఖర్ , దడాల సత్తికొండ , ఆనాల పాపారావు, దున్నా చంటి , కందికట్ల మాధవ, ధూళిపూడి సుబ్రహ్మణ్యం, ఎన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.**

## మ్యాక్స్ కాఫీ రైతులకు రూ.90 లక్షలు బోనస్

### మ్యాక్స్ అధ్యక్షుడు సెగ్గె కొండలరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : గిరిజన కాఫీ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక పరిమిత సంఘం (మ్యాక్స్) రైతులకు రూ.90 లక్షల బోనస్ పంపిణీ చేయనున్నట్టు అధ్యక్షుడు సెగ్గె కొండలరావు తెలిపారు. వైసీటీ మ్యాక్స్ కార్యాలయంలోడైరెక్టర్లతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ సహకారంతో మ్యాక్స్ పరిధిలోని చింతపల్లి, జీకే వీధి, జి.మాడు గుల మండలాల గిరి జన రైతులు పండించిన కాఫీ గింజలను మార్కెటింగ్ చేసినట్టు చెప్పారు. మూడు మండలాల్లో 3,500 మంది రైతుల నుంచి 1,087 మెట్రిక్ టన్నుల కాఫీ గింజలను సేకరించామన్నారు. రైతులు పండించిన కాఫీ పండ్లను మ్యాక్స్ సేకరించి చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్ వద్ద పప్పు తయారు చేయడం జరిగిందన్నారు. రైతులకు కిలో కాఫీ పండ్లకు రూ.32 ధర తొలివిడతగా చెల్లించామన్నారు. కాఫీ పండ్లను శుద్ధి చేసి క్లిన్ కాఫీ గింజలను ఈ ఏడాది రూ.294 ధరకు విక్రయించామన్నారు. ఖర్చులు పోనూ వచ్చిన లాభంలో రూ.90 లక్షలు బోనస్ రూపంలో రైతులకు అందజేసేందుకు ఐటీడీఏ పీవో, బోర్డు డైరెక్టర్లు నిర్ణయించినట్టు చెప్పారు. కిలోకి రూ.8 చొప్పున రైతుల వ్యక్తిగత ఖాతాల్లో బోనస్ జమ చేస్తామన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మారిన బ్రిటన్- మారని భారత్

ఇప్పుడు మన దేశంలో రెండు అంశాలపై చర్చ జరుగుతోంది. అందులో ఒకటి- బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా ఎవరిని ఎంపిక చేసుకోవాలనే విషయమై అధికార కన్సర్వేటివ్ పార్టీలో కొనసాగుతోన్న అంతర్గత ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తి రిషి సునాక్ గెలుస్తారా లేదా? అన్నది. భారత్ దాదాపు రెండు శతాబ్దాల పాటు బ్రిటన్‌కు వలస దేశంగా ఉన్నది. శ్వేతజాతీయుల వ్యవహారశైలి ఎట్లా ఉంటుందనేది భారతీయులకు అనుభవమే. వలస రాజ్యాల ప్రజలు, ఐర్లాండ్ వారు, నల్లజాతి వారు, కుక్కలు లోపలికి ప్రవేశించడానికి అనుమతి లేదు అని అక్కడి బ్రిటన్ లోని క్లబ్‌ల ముందు బోర్డులు ఉండేవన్నది ఆ దేశంలో స్థిరపడిన పలు తరాల భారతీయుల అనుభవం. మరి అలాంటి దేశానికి వలస రాజ్యంగా ఉన్న భారత్‌కు చెందిన భారతీయ సంతతి వ్యక్తిని ప్రధానమంత్రిని కానిస్తారా? అసలు, ప్రధానమంత్రి పదవికే పోటీ చేసేంత ధైర్యం సునాక్‌కు ఎక్కడి నుంచి వచ్చింది?

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించిన తరువాత బ్రిటిష్ ప్రజలు మారారు. వారి ఆలోచన ధోరణీ, మానసిక ప్రవృత్తీ మారింది. హక్కులు, సమానత్వం వంటి అంశాలను వారు పుస్తకాల్లో చదువుకుని వదిలేయలేదు, ఆచరణలో పెట్టారు. అందుకే అక్కడ రిషి సునాక్‌కు ప్రధానమంత్రి పదవికి పోటీ చేసే అవకాశం కలిగింది. తన విధానాలను, ఆలోచనలను ఆ దేశ జనంతో పంచుకునే సదవకాశం దక్కింది. అక్కడి ప్రజల్లో పూర్వపు శ్వేతజాతి అహంకారపు ఘీంకారాలు ఇప్పుడు లేవు. సునాక్ తమ దేశ పౌరుడయ్యాడు, ఈ దేశం కోసం పనిచేస్తానని అంటున్నాడు కాబట్టి ఈయన తమ వాడే అని బ్రిటిషర్లు భావిస్తున్నారు. బ్రిటన్ పౌరులలో అత్యధికులు సునాక్ ఆర్థిక విధానాలు బావున్నాయని అంటున్నారు. అంతే కాదు, రంగును బట్టి, దేశాన్ని బట్టి ఇక్కడ తేడాలు ఉండవు, అంతా ఒక్కటే అనే భావనను మెజార్టీ ప్రజలు వ్యక్తం చేస్తున్నట్లు బ్రిటిష్ మీడియా సంస్థలు చెప్తున్నాయి.

ఇక రెండో అంశం- రాజస్థాన్ రాష్ట్రంలోని ఒక గ్రామీణ పాఠశాలలో టీచర్లకు ఉద్దేశించిన కుండలోని నీళ్లు తాగాడని ఇంద్రకుమార్ మేఘవాల్ అనే దళిత విద్యార్థిని ఒక ఉపాధ్యాయుడు తీవ్రంగా కొట్టి, చంపిన దారుణ ఘటన. దీనిపై మీడియాలో, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. రాజస్థాన్ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. అక్కడ బ్రిటిషర్లు తాము మారామని చెప్తున్నారు. ఇక్కడ భారతీయులు సంప్రదాయ కుల ఉచ్చులో నుంచి తాము ఇంకా బయటకు రాలేదని నిరూపించుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు, అప్పులు వారసత్వంగా ఇస్తున్నట్లు... ఇక్కడ కులాన్నీ ఇస్తున్నారు. అమానుష కులభావన భారతీయుల బుర్రల నుంచి వైదొలగడం లేదు. తరాలకు తరాలు మారుతున్నా గుడిలో, బడిలో, బజారులో అంతటా కులం ఇంకా బలంగానే ఉంది. గుక్కెడు నీళ్ల కోసం ఆ పిల్లవాడు కుండను ముట్టుకున్నందుకు అతడి కుటుంబానికి పుట్టెడు దుఃఖం మిగిలింది. ఇంతటి అమానవీయతను ఈ దేశం ఇంకా ఎందుకు మోస్తున్నది? ఆక్సిజన్ కంటే కులం ముఖ్యం అనే భావన సదరు టీచర్‌లో ఉండబట్టే అతడలా వ్యవహరించాడు. సదరు టీచర్‌కు ఇంట్లోనూ, ఆయన చదువుకున్న బడిలోనూ సాటి మనుషులను గౌరవించాలనే ఇంగితం నేర్పకపోవడం, కుల భావ దాస్యం నుంచి బయట పడేసే బలమైన వ్యవస్థ లేకపోవడం వల్లనే ఆ ఉపాధ్యాయుడు జాతికి లజ్జాకరమైన దురాగతానికి పాల్పడ్డాడు. మనలో ఇంకా మధ్య యుగాల వాసనలు పోలేదనేందుకు ఈ ఘటన సాక్ష్యంగా నిలుస్తున్నది.

'సజీవంగా సమాధుల్లో బతుకుతున్న వాళ్లం. ఆ పరమేశ్వరుడే మా కోసం అమ్మను (సావిత్రీబాయిని) మా వద్దకు పంపించాడు. గొడ్డు కన్నా హీనంగా చూస్తున్న సమాజంలో గౌరవంగా బతికేందుకు, మేము మనుష్యుల మేననే గుర్తింపునిచ్చింది అమ్మ' అని ఓ మాతంగ బాలిక మరాఠీలో రాసింది. ఈ మాటలు ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం కంటే ముందువి. దాదాపు రెండు శతాబ్దాల తరువాత కూడా ఆమె నాడు రాసిన మాటలే... భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ కాస్త అటు ఇటుగా ఇప్పటికీ విన్పిస్తూనే ఉన్నాయి. ఇది మన జాతికి అత్యంత వేదనా భరితం అన్న మాటతో ఏకీభవించని వారెవరైనా ఉన్నారా?

## జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వేదిక ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి త్వరలో జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున జీవీఎంసీ కమీషనర్ జీ. లక్ష్మీషా తో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అందులో భాగంగా సభా వేదిక ఏ.యు కన్వెన్షన్ సెంటర్ ను పరిశీలించి వేదిక పై ఏర్పాట్లు, సీటింగ్ , పార్కింగ్ తదితర విషయాలపై అధికారులకు సూచనలు జారీ చేశారు.



## సిసోదియా నిందితుడు మాత్రమే.. అసలైన సూత్రధారి ఆయనే

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్



దిల్లీ: దిల్లీ ఎక్సైజ్ విధానం పై అవినీతి ఆరోపణల వ్యవహారంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా కేవలం నిందితుడేనని.. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అసలైన సూత్రధారి అని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. 'ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో నంబర్ వన్ నిందితుడు మనీశ్ సిసోదియా. కానీ.. ప్రధాన సూత్రధారి అరవింద్ కేజ్రీవాల్' అని ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాజపాకు ప్రధాన ప్రత్యర్థిగా నిలుస్తామన్న ఆప్ వ్యాఖ్యలపై ఠాకూర్ స్పందిస్తూ.. 'ఆ పార్టీ గతంలోనూ ప్రగల్భాలు పలికింది. కానీ.. ప్రధాని మోదీ ముందు నిలబడలేకపోయింది' అని ఎద్దేవా చేశారు. అంతకుముందు మనీశ్ సిసోదియా.. కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్సైజ్ పాలసీలో అవినీతి ఆరోపణలపై సీబీఐ దాడుల ఒకరోజు అనంతరం ఆయన మాట్లాడారు.

'ఎక్సైజ్ అవినీతి గురించి కాదు.. కేజ్రీవాల్‌ను చూసి భాజపా ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ఎందుకంటే.. రాబోయే ఎన్నికల్లో ప్రధాని మోదీకి ప్రధాన ప్రత్యర్థిగా ఆయన్ను చూస్తోంది' అని అన్నారు. విద్య, వైద్యరంగాల్లో కేజ్రీవాల్ కృషికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తున్నందునే ఆయన్ను నిలువరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. దిల్లీ ఎక్సైజ్ పాలసీని పూర్తి పారదర్శకతతో అమలు చేశామని పేర్కొన్నారు.

## స్కూళ్లలో బాలలపై లైంగిక వేధింపులకు చెక్

ముద్రణ, ఫిర్యాదు పెట్టె కోసం పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుండి నిధులు తీసుకోవచ్చు.

తాళం ఉండే ఏదైనా చిన్న పెట్టెను ఫిర్యాదు పెట్టెగా ఉపయోగించవచ్చు మండల విద్యాధికారి, ఇతర విభాగాల అధికారుల సమక్షంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్, ఏఎన్ఎం 15 రోజులకు ఒకసారి ఫిర్యాదు పెట్టెను తెరిచి, అందులో ఉన్న ఫిర్యాదులను చదవాలి ఫిర్యాదుపై అవసరమైన చర్యలకు వారు సంబంధిత శాఖకు తెలపాలి

ఏ విధంగానూ, ఏ సమయంలోనూ ఫిర్యాదుదారు వివరాలను బహిర్గతం చేయకూడదు. అత్యంత గోప్యంగా ఉంచాలి. ఎంఈవోలు డీఈవోలకు రెగ్యులర్ రిపోర్టును పంపాలి డీఈవో ప్రతి నెలా 1, 15 తేదీల్లో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌కి నివేదిక పంపాలి

## కవి సమయం

### శ్రీ శివ



ఎంత మధురమో శివనామము
మధురాతి మధురము శివనామము
ఘనకీర్తి గలట్టి శివనామము
సుఖ శాంతులొసగు శివనామము
మునులు జనులు జపించు శివనామము
భవసాగరం దాటించు శివనామము
భక్తజనుల హృది నిండిన శివనామము
నాగాభరణ నందివాహనా
త్రిలోచనాయ త్రికాలనాథ
అంబాసహిత అపురూప దేవ
కైలాసవాస శ్రీ పార్వతీశ
అందరికీ ఆదిదేవుడా అందుకో మా వందనాలు

...కవితా రచన
చిటమనేని గంగరాజు

## పంచాంగం

మాసం : శ్రావణ; తిథి : దశమి తె.3.58; రోహిణి ఉ.6.45; ప.వ.12.53ల 2.39.

ఆదివారం 21-08-2022

a **మేషం** : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. b **వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. C **మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచు రణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు. d **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. e **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవు తుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనిం చండి. f **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవు తుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. g **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. h **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. i **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. j **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబ˘టం కష్టమే. k **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుక లలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. L **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు.

# శ్రీరామదూత శిరసా: నమామి:



అంజనేయస్వామి చరిత్ర చదివిన వారికి బ్రహ్మ చర్య వ్రతపాలన, శీలరక్షణ, బలబుద్ధుల వికాసము శ్రీరామ చంద్రులవారియెడల భక్తి పూర్వకమైన దాస్య భావము మెదలైన మహత్తర గుణోపదేశము లభిస్తాయి. తనని ప్రార్థించిన భక్తులకు వెల్లప్పడూ సంరక్షిస్తుంటాడు. ఆస్వామి ,భూత, ప్రేత రాక్షసాదులు ఆ స్వామినామాన్ని ఉచ్చరించినంత మాత్రమే పారిపోతాయి.

స్మరణ చేస్తేనే చాలు, అనారోగ్యం కుదుటపడుతుంది. మానసిక దౌర్భగ్య సంఘర్షణలో ఆస్వామి సహకారం లభిస్తుంది. ఆయనవల్ల తులసీదాసుకు రామదర్శనం లభిస్తుంది. ఆయన్ని ధ్యానిస్తే అలౌకికమైన సిద్ధులు లభిస్తాయి. ఆ స్వామి బాలబ్రహ్మచారి ఆయన పరాక్రమం ఆమోఘం.

అందుకే శ్రీ రామచంద్రుడు హనుమంతుని యశస్సు గురించి చెబుతూ, “యుద్ధంలో ఆంజనేయుడు చూపించన పరాక్రమాన్ని యముడు ఇంద్రుడు కుబేరుడు ఇతర లోకపాలకులెవరూ చూపలేరు. అన్నాడు.శ్రీ రామచంద్రునికి గెలుపు లభించడంలో హనుమంతుని వంటి నిష్కాను పరాక్రమవంతుడి పాత్ర ఎంతోవుంది. హనుమంతుడు ఒక్కడు జీవించేవుంటే చాలు మనసంతా లేకుంటేనేం శ్రీరాముడికి తప్పక జయం లభిస్తుంది. అని యుద్ధకాండలో అంటాడు. జాంబవంతుడు, ఆయనలో వుండే శ్రీరామభక్తి కారణంగానే ఆంజనేయుని స్మరణ అమోఘమైన ఫలాన్ని సాధిస్తుంది. జీవితంలో సమస్యలెదురై క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కార్యసాధనకై భక్తులు శ్రీరామసమమేతుడైనా ఆ రామభక్తుని స్మరిస్తే చాలు, భక్తజనవ శంకరుడైన హనుమంతుడు వెంటనే వారి కోరికలు తీరుస్తాడు.శ్రీరామ నామాన్ని ఆంజనేయుడు తన జీవిత సర్వస్వంగా భావించాడు. హనుమంతుడు నలుడు, నీలుడు మెదలైన వానర వీరులకు శ్రీరామనామాన్ని ఉపదేశిస్తూ “త్రాసులోని ఒక పళ్లెంలో సమస్త మహామంత్రాలను ఉంచి, సాధనా ఫలాలను అనంత కోటి జ్ఞాన ధ్యాననాది రెండవపళ్లెంలో కేవలం శ్రీ రామనామాన్ని ఉంచితేచాలు అవన్ని కలిసినా సరితూగవు”అంటాడు.

## సంకీర్తన

శ్రీరామనామాన్ని జపించేవారిపట్ల ఆంజనేయస్వామి తప్పక ప్రసన్నుడై వుంటాడు. అటువంటి వారిపట్ల వారికి తనుకల్ప వృక్షమై సమస్త కోరికలను తప్పక తీరుస్తాడు.

“సమస్తరోగాములకు ఒకే ఒక దివ్యౌషథం కలదు. ఆదియే భగవన్నామం”

మనో నియంత్రణ ముఖ్యంఆధ్యాత్మిక అనేది ఎవరో అందిస్తే వచ్చేదికాదు.ఇతరులు ఎవరైనా ఒక మార్గం చూపగలరే గాని ఆ మార్గంలో గమ్యం చేరేందుకు మనబదులు నడవరు. మన అడుగులతో మనం నవాల్సిందే.ఒకరి బదులుద మరొకరు పరీక్ష రాయడం నేరమని విద్యార్థులకు తెలుసు. అదే విధంగా ఒకరికిబదులు మరోకరు ధ్యానం చేసినా ఫలిత ముండదు. ఆధ్యాత్మీక చింతనకు ముఖ్యం కోరికల నుండి మనసును దూరం చేయడం అని పెద్దలు చెబుతారు. నిజమే, పదునుపోయిన కత్తి పండును కోసేందుకు



పనికిరానట్టే, అనవసరపు ఆర్షణలకు అల్లుకుపోయిన మనసు మంచి వైపు మళ్ళలేదు.కోరికల భౌతిక సుఖాలు, ఆకర్షణల నుండి మెదుడును,

మనసును దూరం చేసినప్పుడే అది ఆధ్యాత్మిక మార్గాన్ని గ్రహించ గలుగుతుంది. ఆలోచనలకు వేసిన మసకను తొలగించుకోవాలి. అలా తొలగించగలగినదే మననకు తొలగించుకోవాలి.

అలా తొలగించినదే ధ్యానం. ఆ ధ్యానంలో వున్న విశేషాన్ని తెలుసుకుంటే ఇక మిగిలిన ఆడ్డంకులన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.

# బీజేపీ బలోపేతమే లక్ష్యం

## భీమిలి నియోజక వర్గ సమన్వయకర్త రామానాయుడు



**భీమునిపట్నం (విజయభాను న్యూస్) :** భీమిలి నియోజక వర్గంలో వచ్చే ఎన్నికల నాటికి బలమైన శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతుందని, భారతీయ జనతా పార్టీ భీమిలి నియోజక వర్గ సమన్వయ కర్త కంటుభుక్త రామానాయుడు చెప్పారు. భీమిలి బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక భీమిలి నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, దీర్ఘకాలిక సమస్యలను కూడా పరిష్కరించ లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మూడేళ్ల పాటు పర్యాటక శాఖా మంత్రిగా చేసినా భీమిలికి ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. బి జే పీ తరపున భీమిలి సమస్యలపై పోరాడతామని, పార్టీ తరపున నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళతామని కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటోందని ఈ విషయాల్ని ప్రతీ ఇంటికి వెళ్లి తెలియజేస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి భీమిలి నియోజక వర్గంలో బీజేపీని పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తామని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు మద్దతిస్తారని నమ్మకం ఉందని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో డబ్బులు పంచడం తప్ప అభివృద్ధి ఎక్కడా కనపడడం లేదని ఆయన విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కూడా శంఖు స్థాపనలకే పరిమితమయ్యారని, శిలాఫలకాలు మిగిలాయి తప్ప పూర్తయిన పనులేమీ లేవని విమర్శించారు. భీమిలి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు కూడా పోరాటాలు చేయడంలో వెనకపడ్డారని అన్నారు.

అందుకే బి జే పీ తరపున ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావలసిన అవశ్యకతను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చింతాడ మోహనరావు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## - మండల కార్యదర్శి గరికిన రాజు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలో ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరగనున్న సిపిఐ 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల సిపిఐ కార్యదర్శి గరికిన రాజు కోరారు. దేవరాపల్లిలో శని వారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టె విధానాన్ని రద్దు చేయాలని, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చెత్త సేకరణ పన్ను, ఆస్తి మూలధన విలువ పన్ను, నీటి పన్నులను, కరెంట్ చార్జీలను రోజువారి పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ పై పన్నులు వేస్తూ ప్రజలు మోయలేని భారాలు మోపుతోందన్నారు. 27వ రాష్ట్ర మహాసభల్లో పై అంశాలన్నీ చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఏఐ వైఎఫ్ జిల్లా కన్వీనర్ వేమల కన్నబాబు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమ నేపథ్యంలో 1925 డిసెంబర్ 26 కాన్పూర్ నగరంలో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉద్యమాల్లో అగ్రభాగముగా నిలుస్తూనే బడుగు బలహీన కార్మికుల పేద మధ్య తరగతి జీవితాల్లో వెలుగు నింపాలని మహా ఉజ్వల పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతకానికి గురై లైన్‌మెన్ దుర్మరణం



ములగాడ (విజయభాను న్యూస్ ): విద్యుత్ మరమత్తులు నిర్వహిస్తున్న గ్రేడ్ -2 కార్మికుడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మల్కాపురం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కు చెందిన గ్రేడ్-2 కార్మి కుడు ఇస్లాం పేటకు చెందిన తాజుద్దీన్ (25) అనే వ్యక్తి తన విధుల్లో భాగంగా దుర్గా బీచ్ తీరమున విద్యుత్ మర మ్మత్తుల కోసం (హెచ్‌టి లైనైపై) విధులు నిర్వర్తి స్తుండగ ప్రమాదవ శాత్తు విద్యుత్ ఘాతకానికి గురైయ్యాడు. దింతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శాఖ విద్యుత్ అధికారులు స్థానిక మల్కాపురం పోలీసు లకు ఫిర్యాదు చేశారు. దీంతో తాజుద్దీన్ కుటుంబ సభ్యులు మల్కా పురం సబ్ స్టేషన్కు చేరుకోవ డంతో తాజుద్దీన్ కుటుంబ సభ్యుల రోదన అక్కడ ఉన్న పలువురుని కంటతడి పెట్టిం చింది. ఈ ప్రమాదం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కింద స్థాయి ఉద్యోగులు నిధులు నిర్వర్తిం చేటప్పుడు అధికారులు పూర్తి పర్యవేక్షణలో వారికి పూర్తి రక్షణ కలిగే పని ముట్లను సరఫరా చేసి విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలై పోవడం చాలా బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇటు వంటి ప్రమాదాలు ఎన్ని చోటు చేసుకున్న అధికా రుల్లో మార్పు రాకపోవడం చాలా బాధాకరం అని వాపోతున్నారు. అయితే దీనిపై పూర్తి సమాచారం తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

# తత్వశాస్త్రంలో కొడవటి గంటి రాజారావుకు డాక్టరేట్

## - ఏయూ ఉప కులపతి పీవీ జిడి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందజేత



విశాఖపట్నం: తత్వశాస్త్ర విభాగంలో రెవరెండ్‌ఫాదర్ కొడవటిగంటి రాజారావు కు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. " కేథలిక్ చర్చి ద్వారా అభి వృద్ధి కార్యక్రమాలు- మహిళా సాధికారతకు దోహద పడిన విధానం" అనే అంశంపై పరిశోధన చేసినం దుకుగాను ఈ డాక్టరేట్ ను ఏయూ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలోనే ఏయూ ఉపకులపతి పివిజిడి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ అందజేశారు. ఈయన పరిశోధనకు ముఖ్య పరిరక్షకు రాలుగా రజని వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏయూ విసి మాట్లాడుతూ.. ఈ పరిశోధన సామాజిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఏయూ తత్వశాస్త్ర విభాగాధిపతి ఆచార్య వెంకటరావు మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలలో క్యాథలిక్ చర్చి పాత్ర విశేషమైనదని ప్రశంసించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ కొడవటిగంటి ప్రసాదరావును తత్వ విభాగ ఆచార్యులు, సహచరులు అభినందించారు. ఈ మేరకు రాజారావు ఒక ప్రకటన విడుదల చేశారు.

# జాతీయ విద్యా విధానంపై ఇగ్నో శిక్షణ కార్యక్రమం

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించింది. కేంద్ర విద్యా శాఖ పర్యవేక్షణలో యుజిసి అనుమతి పొందిన ఈ శిక్షణా కార్యక్రమం అంతర్జాల వేదికగా రూపొందించబడింది. భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ నూతన జాతీయ విద్యా విధానం గురించిన అవగాహన, దాని అమలులో అనుసరించాల్సిన వ్యూహాలను అధ్యాపకులకు పరిచయం చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని ఇగ్నో ప్రాంతీయకేంద్రాల పర్యవేక్షణలో 15 లక్షల మంది విశ్వ విద్యాలయ, కళాశాల అధ్యాపకులకు అందించడానికి ఉద్దేశించారు.ఈ శిక్షణ కార్యక్రమం పూర్తిగా ఆన్ లైన్ మాధ్యమంలో ఆరురోజులపాటు ఉంటుంది. దాన్ని పూర్తి చేయడానికి మరో 3 రోజుల వ్యవధి ఉంటుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొని చివరిలో జరిగే మూల్యాంకనంలో కనీసం 50 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ చేసుకోవడానికి ఇగ్నో ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ ను రూపొందించింది. ముఖ్యంగా ఆరు రోజుల ఈ శిక్షణ యుజిసి - మానవ వనరుల అభివృద్ధి కేంద్రాలు అందించే స్వల్పకాలిక అధ్యాపక శిక్షణా కార్యక్రమానికి సమానం మరియు దీనిని అధ్యాపకులు తమ పదోన్నతులకు కూడా ఉపయోగించుకోవచ్చు. ఆ మేరకు యుజిసి అనుమతులు పొందినది ఈ కార్యక్రమంలో ఈ నెల పదిహేనున 76 వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ప్రారంభించిన ఈ కోర్సు ఇప్పుడు దేశంలోని అందరు అధ్యాపకులకు అందుబాటులోకి వచ్చింది.

ఈ మేరకు విశ్వ విద్యాలయ కులపతి ఆచార్య నాగేశ్వరరావు దేశంలోని అన్ని విశ్వ విద్యాలయాల కులపతులకు ప్రత్యేక సందేశం పంపించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పాంతీయ కేంద్రం పరిధిలోని 11 జిల్లాల లోని కళాశాలల ప్రాచార్యులకు, అన్ని విశ్వ విద్యాలయాల కులపతులకు ప్రాంతీయ కేంద్రం తరపున ఈ కార్యక్రమ వివరాలతో కూడిన లేఖలు పంపించారు. వారి పరిధిలోని అధ్యాపకులందరినీ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా వారిని ప్రోత్సహించాలని కోరారు. మరిన్ని వివరాలకు ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని సంప్రదించాలి.

# కళలను ఆదరించాలి

## కళాకారులను గౌరవించాలి - సన్ మూర్తి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కళాకారులను గౌరవించడం ద్వారా సమాజంలో సంతోషం వెల్లివిరుస్తుంది అని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి పేర్కొన్నారు. స్థానిక పౌర గ్రంథాలయంలో స్వర మాలిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన సన్ మూర్తి మాట్లాడుతూ కళలకు నెలవై ఉన్న విశాఖలో కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు జి ఆంజ నేయరెడ్డి నిర్వహణలో గాయనీ గాయకులు గీతాలు ఆలపించి ప్రేక్షకులను మైమరపించారు. ఈ సంగీత విభావరిలో చైతన్య చిత్రంలోని ఓహో లైలా ఓ చారుశీలా కోపమేల.... అభిలాష చిత్రంలో ఉరకలై గోదావరి.... మంచిరోజులు వచ్చాయి నేలతో నీడ అన్నది.. అంటూ అనేక సినీ గీతాలు ఆల పించారు. మహమ్మద్ ఖాన్, ఎన్ మూర్తి, నాగు, జోసఫ్, రాజు, చారి, రాము, రాజు, బాబ్జి భాగ్యలక్ష్మి గీతాలను ఆలపించారు.

# సర్పంచ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఇసి సభ్యులు



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు (ఇంజనీర్) పుట్టినరోజు సందర్భంగా వైకాపా రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు వెన్నెలపాలెంలో సర్పంచ్ అప్పారావు ను శాలువా పూలమాలతో సత్కరించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. భవిష్యత్ రాజకీయాలలో మరిన్ని విజయాలను అందుకోవాలని ఈ సందర్భంగా పైలా ఆకాంక్షించారు.సర్పంచ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు మండలపార్టీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజశేఖర్,మాజీ ఆర్ ఇసియస్ చైర్మన్ చల్లా కనకారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా కనకారావు, ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, నాయకులు పైల సత్యనారా యణ, పైల రేగారావు, అయ్యబాబు ఉన్నారు.

# కన్నుల పండువగా నాట్య కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**- పలువురు ప్రముఖుల హాజరు**
**- కళాకారులను ఆదుకోవాలని విన్నపాలు**



అనకాపలి (విజయభాను న్యూస్) : అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ కాలేజీ జంక్షన్ వద్ద గల అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం విశాఖ డాన్సర్స్,డాన్స్ మాస్టర్ ల అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు ,వ్యాపారవేత్తలు ,సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ మేరకు సినియర్ కళాకారులు మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తరతరా లుగా కళలను నమ్ముకుంటూ సాగిస్తున్న వారంతా నేటి ప్రతి కూల పరిస్థితులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు .



తక్షణమే కళాకారుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది కళాకారులు పాల్గొని అలరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి యువ నేత దాడి జైవీర్, బీ సెట్టి జగన్, ముఖ వ్యాపారవేత్త ఎంవిఆర్ తనయుడు సతీష్ ,జీవీఎంసీ ఆ డిషనల్ కమిషనర్ శ్రీనివాస్ ,కాంగ్రేగుల శ్రీరాములు, టిడిపి నాయకుడు మల్ల సురేంద్ర ,వీడిడిఎంఏ కళాకారులు రాజు ,రమేష్ ,సంతోష్ ,లుక్స్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 555వ రోజుకు చేరుకున్న విశాఖ ఉక్కు దీక్షలు



గాజువాక (విజయభాను న్యూస్): స్టీలుప్లాంటు ప్రభుత్వరంగంలో కొనసాగాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 555 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి పోరాట కమిటీ నాయకులు ఎన్.రామారావు, గంధం వెంకట్రావు, జె.రామక్రిష్ణ, కోగంటి లెనిన్ బాబు, కె.పరందామయ్య మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ పోతే భారతదేశం మరో సోమాలియా దేశంగా తయారు అవుతుందని, ఇప్పటికే దేశంలో కొత్త పరిశ్రమలు లేక ఉద్యోగాలు రాక ఎక్కువ యువత నిరాశలో ఉందని,

దీని వలన దేశం స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తరువాత కూడా ఇంకా ఆర్థికంగా ఎదగుతూనే వుందని, ఈ సమయంలో విశాఖపట్నం స్టీలు ప్లాంటు ను ప్రవేటువారికి అమ్మాలని చూడటం అన్యాయమని, దీనికి వ్యతి రేకంగా విశాఖ ఉక్కు కార్మికులందరు ఐక్యంగా ఉద్యమించి ఉక్కు కర్మాగారాన్ని కపాడుకోవాలన్నారు. ఇన్స్టుమెంటేషన్, క్యుఎటిడి, డీ ఎన్ డబ్ల్యూ, ఆర్ ఇ డి విభాగాలకు చెందిన కార్మికులు కె శ్రీనివాస్ రెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావు కె శ్రీరామచంద్ర రావు, సూరిబాబు ,చికటి శ్రీనివాస్,మోహన్ కృష్ణ, గణపతి శివ, జయప్రకాశ్, రామకోటి, తదితరులు ఈ నిరహదీక్ష శిబిరంలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం స్థానిక జివిఎంసి 32 వ వార్డ్ లో అనారోగ్యంతో ఇటీవల చనిపోయిన రాముా కుటుంబసభ్యులకు 32 వ వార్డు ఇంచార్జి బద్రీనాథ్ హార్దిక సహాయం మృతుని తల్లి కమ్మలమ్మకు అందచేసి చేసి తన దాతృ త్వాన్ని చాటు చెప్పుకున్నారు. చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం 32వార్డు ఇంచార్జి కందుల బద్రీనాథ్ చేతులమీదుగా అందచేశారు. కార్యక్రములో నీలా బాబు, లారా ఆది బాబు, శ్రీను, బుజ్జి అరుణ్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లోని సంచారజాతుల అభివృద్ధికై భారతీయ జనతా పార్టీ ప్రత్యేక దృష్టి, భరోసా



**విశాఖపట్నం, వాయిస్ న్యూస్ :** బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజు, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంటు జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి సమక్షంలో బిజెపి విశాఖపట్నం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలోని సంచార, అర్ధ, సంచార విముక్త జాతులు (ఎన్ టి, డి ఎన్ టి, ఎస్ ఎన్ టి) లను అభివృద్ధి చేయుటకై రాజకీయంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగాల కొరకు మరియు సంచారజాతుల సమస్యలను తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికై ప్రత్యేకంగా జిల్లాల పర్యటన చేయు చున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచారజాతుల కన్వీనర్ అరబోలు చంద్రశేఖర్ విశాఖ జిల్లాలో పర్యటించారు.

ఈ పర్యటనలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు సనపల రామకృష్ణ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి గొర్లె నాగార్జున బాబు, ఓబిసి మోర్చా జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పోతిన పైడిరాజు (చిన్ని) పాల్గొని సంచార జాతులైన మందుల, రెడ్డిక, పాముల, బుడబుక్కల, దొమ్మర, గంగిరెద్దుల తదితర జాతులను కలిసి వారి సమస్యలను తెలుసుకొని మన ప్రధాని నరేంద్ర మోడీ వారి కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి వారిని అభివృద్ధి చేయగలమని, వారి సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# అన్నమాచార్య, హనుమంతుని విగ్రహాలు పునఃనిర్మాణం చేయాలి

### అన్నమయ్య గృహసాధన సమితి, విజయ శంకర స్వామి

విశాఖ సిటీ :- కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని మళ్ళీ పునఃనిర్మాణం చెయ్యాలి, సనాతన సమధర్మ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అన్నమయ్య గృహసాదన సమితి విజయ శంకరస్వామి డిమాండ్ చేశారు. శనివారం విశాఖపట్నం ప్రెస్‌క్లబ్‌లో శంకరస్వామి మీడియాతో మాట్లాడుతూ.. విన్నపాలు వినవలె... వింతవింతలు పన్నగపు దోమతెర పైకెత్త వేలయ్య అంటూ శ్రీవారి భక్తుల హృదయాల్లో... సుస్థిర స్థానాన్ని ఏర్పచుకున్న అన్నమయ్య ఇంటిని పునఃనిర్మాణం చెయ్యాలని, అన్నమాచార్య మరియు హనుమంతుని యొక్క విగ్రహాల నిర్మాణం చేపట్టాలని విన్నపాలు చేసినా వినే నాధుడు లేకపోయే అని అన్నమయ్య గృహసాదన సమితి విజయ శంకర స్వామి అన్నారు. హిందూ కవి అన్నమయ్య కీర్తనలతో భగవాన్ వేంకటేశ్వర స్వామి భక్తి గీతాలకు ప్రసిద్ధి చెందాడు. అంతటి ప్రాముఖ్యత పొందిన అన్నమయ్య గృహాన్ని కూల్చేసారు.. అదే స్థానంలో అన్నమయ్య గృహాన్ని తిరుమల కొండపైన యథాతథంగా, యథాస్థలంలో.. మళ్లీ.. నిర్మించాలి. పవిత్రమైన అన్నమయ్య మండపాన్నీ, అన్నమయ్య స్వహస్తాలతో పూజించిన హనుమంతుని విగ్రహాన్నీ, అన్నమయ్య విగ్రహాన్నీ.. యథాస్థలంలో.. ఉన్నది ఉన్నట్టుగానే.. పునఃస్థాపించాలి..! అన్నమయ్య సంకీర్తనల వైభవాన్నీ, సందేశ మహత్వాన్నీ.... చాటే విధంగా, ఆ మహనీయుడి స్మృతి చిహ్నాన్ని.. తిరుమల కొండ పైన ఏర్పాటు చెయ్యాలి..!!. తిరుమల కొండపై అఖండ హరి నామ సంకీర్తన



కొనసాగించాలి.. టీటీడి దేవస్థానం వారికి పదేపదే విజ్ఞప్తులు, నిరసనలు చేసి 20 ఏళ్లు గడిచినా ఈ విషయంలో దేవస్థానం ఏమీ చేయలేదు" అని శంకరస్వామి తెలిపారు. తిరుపతిలో ఆధ్యాత్మిక నేతలు నిరసన సభ నిర్వహించి తాళ్లపాక అన్నమాచార్య ఇంటిని పునఃనిర్మించాలని డిమాండ్

ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకొమ్మని.. అందరికి.. మహా విన్నపం. ఆశయ సాధనలో కేవలం తొలి మెట్టు..! తెలుగు భాష ప్రాణ దీపమైన సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్యకి జరిగిన అపచారాన్ని సంపూర్ణంగా సరిదిద్దినంత వరకూ.. 'అన్నమయ్య గృహ సాధన సమితి' విశ్రమించదని హెచ్చరించారు.

# శ్రీ మీనాక్షి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో అత్యంత వైభవంగా శాంతి కల్యాణం



తాళ్ళరేవు (విజయభాను న్యూస్) : తాళ్ళరేవు మండలం పరిధిలోని నీలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మీనాక్షి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఆలయ సంప్రోక్షణ పూజలలో భాగంగా స్వామివారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయంలో విగ్రహ ప్రతిష్ట పూర్తయి నాలుగు నెలలు కావస్తున్న సందర్భంగా సంప్రోక్షణ పూజలను వేద పండితులు భాస్కర శర్మ నేతృత్వంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, శాంతి హెూమం, శాంతి కల్యాణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో చేశారు. ఆలయ నిర్మాణ కర్త కంచర్ల వెంకట నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ చిట్టూరి నాగమణి, కలికి మూర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రెడ్డి సతీష్ దంపతులతో పాటు, స్థానిక నాయకులు, పలువురు వ్యాపారవేత్తలు పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలో విద్యార్థి, ప్రజా సంఘాలకు అనుమతి లేదని తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలి

**ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్**




అల్లూరిజిల్లా. విజయ భాను న్యూస్ : పాడేరు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాడేరు శాఖ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ గిరిజన పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థి, ప్రజాసంఘాలు అనుమతి లేదని తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలనీ అయన డిమాండ్ చేసారు, పాఠశాలల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని అధికారులకు, ప్రజాప్రతినిధులకు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులను గిరిజన పాఠశాలలో, కళాశాలలో వెళ్లకుండా ఎలా నియంత్రిస్తారని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమై విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి, ప్రజాసంఘాలను అనుమ తించకుండా విద్యార్థుల సమస్యలు విద్యార్థుల నుండి తెలుసుకోలేని విధంగా తీసుకొచ్చిన జీవో గిరిజన పాఠశాలలో, కళాశాలలో సమస్యలు సమస్యలు నిల యంగా మారే అవకాశం ఉందన్నారు. ఎటువంటి జీవోలు తీసుకొచ్చి విద్యార్థుల సమస్యలు చెప్పుకోలేని విధంగా విద్యార్థుల గొంతు నొక్కే విధంగా తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలనీ అయన డిమాండ్ చేసారు.లేనిచో విద్యార్థి, ప్రజాసంఘాలు ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గెమ్మెలి కళ్యాణ్, బిసాయి కామరాజు, డిగ్రీ కళాశాల అధ్యక్షులు కిముడు మల్లేష్, సీసా సత్తిబాబు పాల్గొన్నారు.

# 22 న చింతపల్లి లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, అర్జున్ ముండా పర్యటన



అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు. 22 న సోమవారం నాడు కేంద్ర మంత్రులు పర్యాటక శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా చింతపల్లి రానున్నారు, వారి పర్యటనను,విజయవంతం చేయాలని. బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమా మహేశ్వరరావు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు పిలుపునిచ్చారు, .తేదీ 22 సోమవారం నాటికి .అల్లూరి సీతారామరాజు .రంప పితూరీ లో భాగంగా చింతపల్లి పోలీస్ స్టేషన్ లో బ్రిటిష్ ప్రభుత్వం నిరసనగా దాడి చేసి 100 సంవత్సరాలు పూర్తియ్యిన సందర్భంగా ఘటన స్థలాన్ని. కేంద్ర మంత్రులు గౌరవనీయులు శ్రీ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి గారు. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ అర్జున ముండా హాజరుకానున్నారు కావున యావన్మంది ప్రజలు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అర్జీలు పెట్టుకున్న వాళ్లు కూడా వచ్చి వారి వారి అభిప్రాయాలు కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, జిల్లా ప్రాధాన కార్యదర్సులు సల్లా రామకృష్ణ, డా రాఘవేంద్రరావు, సీనియర్ నాయకుడు రవికుమార్ పెనుమాక తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం పిల్లల లైంగిక దాడులపై అణ్వాయుధం

### - సీఆర్పీఎఫ్ సమావేశంలో వక్తలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం పిల్లలను లైంగిక నేరాల నుండి రక్షించేందుకు దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకొచ్చిన పోక్సో చట్టం అన్వాయుధం వంటిదని వక్తలు అన్నారు.చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) విశాఖ నగర శాఖ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,స్త్రీ శిశు సంక్షేమ శాఖ,రాష్ట్ర బాలల హక్కుల పరి రక్షణ కమిషన్(ఎపిఎస్సీపిసి ఆర్)లు సంయుక్తంగా శనివారం సీతమ్మధారలోని క్రిష్ణ మందిరం సెమినార్ హాలులో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న శాసన మండలి సభ్యులు పాకలపాటి రఘురామ వర్మ,శ్రీమతి వరుదు కళ్యాణి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,కమిషన్ సభ్యులు గొండు సీతారాం,చైల్డ్ వెల్ఫేర్ రీజినల్ ఛైర్మెన్ ఎం.మాధవి వర్మ,అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పప్పల రామ్మోహన్ రావులు చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీలు రఘురామ వర్మ,వరుదు కళ్యాణి లు మాట్లాడుతూ బాలలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని ముందుండి నడుపుతున్న చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం,ప్రభుత్వ శాఖలను,బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లను అభినందిస్తున్నామని అన్నారు,2012 వ సంవత్సరంలో అమలులోకి తెచ్చిన ఈ చట్టం లో ప్రముఖంగా 12 నుండి 16 ఏళ్లు లోపున్న బాలికలపై అత్యాచారాలకు ఒడిగట్టే మృగాళ్ల భరతం పట్టే చక్కని పదునైన అస్త్రం లాంటి చట్టం అన్నారు.వికృత చేష్టలతో పిల్లల హక్కులను హరించే వారిని కఠినంగా శిక్షించేలా రూపొందించిన ఈ చట్టం వల్ల అత్యాచారం జరిగినట్లు నిర్ధారణ జరిగితే 10 నుండి 20 ఏళ్లు వరకు కఠిన కారాగార శిక్షతో పాటు అపరాధ రుసుములు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.పిల్లలను ప్రేమతో దగ్గర చేర్చుకోవాలి గాని వారి జీవితాలను బుగ్గి పాల్జేసే లైంగిక వేధింపుల నుండి యావత్ సమాజం విడనాడాలని పిలుపునిచ్చారు,ఇటువంటి సదస్సులు సమావేశాలు వల్ల సమాజంలో ఈ చట్టంపై అవగాహనతో పాటు మార్పును తీసుకురావచ్చని అభిప్రాయ పడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ కేసలి అప్పారావు,కమిషన్ సభ్యులు గొండుసీతారాం లు మాట్లాడుతూ రాష్ట్రంలో పోక్సో కేసులు ఎన్ని నమోదై ఉన్నాయి,వాటి పూర్వాపరాలు ఎలా ఉన్నాయి,పిల్లలకు ఎంత వరకు న్యాయం చేకూరుతోంది, ఫిర్యాదులు అందించేందుకు పోలీసు స్టేషన్లకు వచ్చే పిల్లలపై పోలీసులు అందిస్తున్న ప్రేమ పూర్వక,స్నేహపూర్వక విధివిధానాలు,తీరుపై సమగ్రవంతంగా తమ కమిషన్ సారథ్యంలో అన్ని జిల్లాల అధికార యంత్రాంగాల నుండి వివరాలు సేకరించి వివిధ అంశాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని అన్నారు.తమ కమిషన్ ప్రభుత్వ శాఖలు, ఎన్జీఓ సంస్థలుతో మమేకమై ఈ చట్టంపై అధిక సంఖ్యలో సదస్సులు సమావేశాలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్ర కళ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేంకటేశ్వరి,దిశ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.నీలిమ,బి.సి.కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్,చైల్డ్ లైన్ జిల్లా కో.ఆర్డినేటర్ డేవిడ్ రాజు, పి.ఆనందరావు,కీ స్టోన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ సీఆర్పీఎఫ్ ప్రతినిధులు హరీష్, ఆది మూర్తి,ప్రవీణ త్రినాథ్,సీతారామ కృష్ణ,డాక్టర్ జగ్గారావు,చిన తల్లి తల్లి, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగర్ తీరాన వైజాగ్ ఆటో ఎక్స్ పో

## - కొలువుదీరిన కొత్త బ్రాండ్ కార్లు బైకులు
## - ఎక్స్ - పో ప్రారంభించిన ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ సాగర తీరాన అన్ని బ్రాండ్ల కార్లు బైకులతో వైజాగ్ ఆటో ఎక్స్పో ప్రారంభమైంది . శని, ఆదివారాలు రెండు రోజుల పాటు జరిగే ఈ ఆటో ఎక్స్పోలో అన్ని కంపెనీల కార్లు మోటార్ బైక్ లు ప్రదర్శనలో నిలిచాయి. ఈ ఎక్స్ పోను శనివారం ఉదయం శాసన మండలి సభ్యురాలు వరుదు కల్యాణి ప్రారంభించారు. రేస్ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ నేతృత్వంలో జరుగుతున్న ఎక్స్పోలో 16 కంపెనీలు పాల్గొన్నాయి . శ్రావణ మాసం సందర్భంగా కొత్త కార్లు కొనుగోలు చేద్దామనుకునే వారికి ఇది సువర్ణవకాశం అని వరుదు కళ్యాణి అన్నారు. ఎక్స్ఛేంజ్ ఆఫర్లు ప్రత్యేక డిస్కౌంట్లతో ఒకే చోట అన్ని కంపెనీల ఉత్పత్తులను ఉంచడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేస్ ఈవెంట్ మేనేజర్ దాడి రవి కుమార్, మిస్ సౌత్ ఇండియా విజేత చరిష్మా, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.



# "శ్రీవారి సేవలో కర్ణాటక సిఎం, మాజీ సిఎం"



తిరుమల /తిరుపతి (విజయభాను న్యూస్): కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై , మాజీ ముఖ్యమంత్రి యద్యూరప్ప శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించు కున్నారు . ఆలయం ఎదుట టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వీరికి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం . రంగనాయకుల మండపం లో పండితులు వేద ఆశీర్వచనం చేశారు . అనంతరం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి. సిఎం , మాజీ సిఎం లకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

## శిల్పకళావేదికలో ఉద్రిక్తతల నడుమ ముగిసిన మునావర్ కామెడీ షో

హైదరాబాద్: ఉద్రిక్తతల నడుమ మాదాపూర్‌లోని శిల్ప కళావేదికలో మునావర్ స్టాండప్ కామెడీ షో ముగిసింది. కామెడీ షోను అడ్డుకుంటామని గోషామహల్ భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించిన నేపథ్యంలో శిల్పకళా వేదిక వద్ద ఐదుగురు డీసీపీలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. మునావర్ షోను వీక్షించేందుకు నగరం నుంచి యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈక్రమంలో షోను అడ్డుకునేందుకు వచ్చిన భాజపా కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఎస్‌వోటీ పోలీసుల దుస్తుల్లో వచ్చిన కార్యకర్తలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

### జిల్లా కలెక్టర్ డా.మల్లిఖార్జున ను మర్యాదపూర్వకంగా కలిసిన రెవెన్యూ
## ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): నూతనంగా ఎన్నికైన విశాఖ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున ను కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ ఎస్. ఏ. త్రినాథరావు, సెక్రెటరీ సీహెచ్.వి.రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ డి.రాజేంద్ర వర్మ, వైస్ ప్రెసిడెంట్ కే.వి.రామలక్ష్మి మరియు ఇతర సభ్యులు పాల్గొని కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేశారు.

## మంత్రి ఆర్కే రోజాని మర్యాదపూర్వకంగా కలిసిన పీవీ సింధు



హైదరాబాద్: కామన్వెల్త్ బంగారు పతక విజేత పీవీ సింధు ఆంధ్రప్రదేశ్ పర్యాటక, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజాని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో మంత్రి రోజా కుటుంబ సభ్యులు, పీవీ సింధు కుటుంబ సభ్యులు కలిసి లంచ్ చేశారు. ఈ సందర్భంగా కామన్వెల్త్ గేమ్స్ సింగిల్స్ ఈవెంట్‌లో తొలి బంగారు పతకం సాధించిన సింధు విజయానికి యావత్ దేశం గర్విస్తోందని మంత్రి రోజా అన్నారు. భవిష్యత్తులో సింధు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందించిన సహకారానికి పీవీ సింధు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి వారం విధిగా ఫ్రైడే -డ్రైడే పాటించండి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

మహా విశాఖ నగరంలో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులు ప్రబలకుండా, దోమలు వృద్ధి చెందకుండా, ప్రతివారం విధిగా ఫ్రైడే డ్రైడే బీపాటించేలా విశాఖ నగర వాసులకు వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు అవగాహన కల్పించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆదేశించారు. శనివారం ఆయన 3వ జోన్, 24వ వార్డు, వినాయక నగర్ పరిసర ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను ఇంటింటా తనిఖీలు నిర్వహిస్తూ పర్యటించారు.

ఈ పర్యటనలో కమిషనర్ ప్రతి ఇంటి ముందు నిలువ చేసుకున్న నీటి నిల్వలలో దోమల వృద్ధికి సంబంధించిన లార్వాలను గుర్తించి, వాటిని వెంటనే ఖాళీ చేయించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎన్నో ప్రచార, ప్రసార కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ, ప్రజలకు వాటిని తెలియపరచడంలో వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు విఫలమవుతుండడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి నిల్వలలో దోమలు వృద్ధి చేసే లార్వాలు ఎక్కువగా కనబడుతున్నాయంటూ, అందుకు తగిన అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అందించడం లేదని వార్డు శానిటరీ కార్యదర్శి, వాలంటీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్లు, వార్డు కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి దోమల వృద్ధిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పిస్తున్నదీ, లేనిదీ పలు నివాసిత కుటుంబాలను అడిగి తెలుసు కున్నారు. వార్డు కార్యదర్శి సక్రమంగా విధులు నిర్వహించడంపై విఫలమైనందుకు గాను ఆ వార్డు కార్యదర్శికి మెమోను జారీ చేయవలసినదిగా జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ ను కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు అందించవలసిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు మరియు ఆరోగ్య రక్షణకు కావలసిన చర్యలు చేపట్టవలసిన బాధ్యత ప్రజారోగ్య వ్యవస్థదేనని అన్నారు. ప్రజారోగ్య వ్యవస్థకు సంబంధించిన విధులు

సక్రమంగా నిర్వహించని వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జోనర్ కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం దోమలు ఎక్కువగా వృద్ధి చెందే వస్తువులను ప్రదర్శించి, నినాదాలతో అవగాహనా ర్యాలీను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడవ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, సహాయ వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్, ఏసిపి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## 50 కేసులను పరిష్కరిస్తుంటే.. 100 కొత్త కేసులొస్తున్నాయ్..

దిల్లీ: న్యాయ వ్యవస్థల్లో పెండింగ్ కేసులు నానాటికీ పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా పలు కోర్టుల్లో కలిపి మొత్తం దాదాపు 5 కోట్ల కేసులు విచారణ దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలోపెండింగ్ కేసులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తులు కేసులు పరిష్కరిస్తున్న కొద్దీ.. అంతకు రెట్టింపు సంఖ్యలో కొత్త పిటిషన్లు వస్తున్నాయన్నారు. "ఇప్పుడు ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల అవగాహన పెరిగింది. తమ వివాదాలను పరిష్కరించుకునేందుకు కోర్టులను ఆశ్రయించేవారు పెరుగుతున్నారు. న్యాయమూర్తులు 50 కేసులను పరిష్కరిస్తుంటే.. 100 కొత్త వ్యాజ్యాలు దాఖలవుతున్నాయి" అని రిజిజు వ్యాఖ్యానించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. సాయుధ బలగాల ట్రైబ్యునల్ సెమినార్‌లో పాల్గొన్న రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. కోర్టుల్లో వ్యాజ్యాలను తగ్గించేలా మధ్యవర్తిత్వంపై చట్టాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే, పెండింగ్ కేసుల విషయంలో భారత్‌ను ఇతర దేశాలతో పోల్చడం సరికాదన్నారు. కొన్ని దేశాల్లో అక్కడి మొత్తం జనాభా కూడా 5కోట్లు ఉండదని, అందువల్ల ఇతర దేశాలతో పోల్చి చూడొద్దని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలు కోర్టుల్లో మొత్తంగా 4.83కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర న్యాయశాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందులో 4కోట్లకు పైగా కేసులో కింది కోర్టుల్లో ఉండగా.. సుప్రీంకోర్టు వద్ద 72వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com